ANDHRAJYOTHI
ఆంధ్రజ్యోతి
30-07-2014

# ప్రతి మధ్య తరగతి కుటుంబంలో ఒకరిని డాక్టర్ చెయ్యడమే లక్ష్యం

## బెలారూస్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఇలినా బెల్లియాకోవా

**రాజమండ్రి సిటీ:** ఎంట్రన్స్‌టెస్టు, డోనేషన్లులేని నాణ్యమైన విదేశీ వైద్యవిద్యను అందించి ప్రతి మధ్యతరగతి కుటుంబంలో ఒకరిని డాక్టర్‌ను చెయ్యడమే లక్ష్యంగా బెలారూస్ మెడికల్ యూనివర్శిటీ ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థు లను ఆహ్వానిస్తుందని యూనివర్శిటీ వైస్ డీన్ ఇలినా బెల్లియాకోవా అన్నారు. మంగళవారం రాజమండ్రి ఆనంద్ రీజెన్సీలో మెడికోఅబ్రాడ్ సంస్థ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదంతో దేశంలో ఇప్పటివరకు 380మందికిపైగా తమ యూనివర్శిటీలో మెడిసిన్ పూర్తిచేసి వైద్యులుగా భారతదేశంలో వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డారన్నారు. తూర్పుయూరప్ భాగంలో బెలారూస్ ఉందనారు. ఇండియా నుంచి వచ్చి తమవద్ద చదువుకుని విద్యార్థులకు పూర్తి భద్రత, ఉత్తమ ప్రమాణాలతో వైద్య విద్యాసౌకర్యాలు అందుబాటు ఖర్చుతో అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా 110దేశాలకు చెందిన విద్యార్థులు బెలారూస్ మెడికల్ యూనివర్శిటీలో చదువుకుంటున్నారన్నారు. ఆరు సంవత్సరాల మెడికల్ కోర్సులు 12 సెమిస్టర్లు ఉంటా యన్నారు. అనంతరం బెలారూస్ మెడికల్ యూనివర్శిటీకి ఇండియాలో కన్సల్టెన్సీగా వ్యవహరిస్తున్న మెడికో అబ్రాడ్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ వి.రాజారాయ్ మాట్లాడుతూ 1991 నుంచి భారతదేశం నుంచి అక్కడకు వెళ్ళి విద్యార్థు లు మెడిసిన్ చదువుతున్నారన్నారు. 10+2, బయాలజీ, ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులుగా ఉండి 75శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు బెలారూస్ యూనివర్శిటీలో చదవడానికి అర్హులన్నారు. దీనికోసం ఎటువంటి ఎంట్రన్స్ టెస్టులు ఉండవన్నారు. బెలారూస్ మెడికల్ యూనివర్శిటీకి ఐయంఈడీ, డబ్ల్యూ హెచ్‌బి, జీఎంసీ, ఐఎంఎ గుర్తింపులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఎంసెట్ పరీక్షలకు లక్ష 20 వేల మంది హాజరైతే ఇక్కడ ఉన్నవి కేవలం 6వేల సీట్లు మాత్రమేనన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళి డోనేషన్లు కట్టి వైద్య విద్య చదువుకునే పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి తరుణంలో బెలారూస్ యూనివర్శిటీ వంటి ప్రభుత్వ యూనివర్శిటీలలో చదవడం ఉత్తమమన్నారు. తక్కువ ఖర్చుతో మెడిసిన్ పూర్తి చెయ్యవచ్చున్నారు. మరింత సమాచారం కోసం కాకినాడలోని మెడికో అబ్రాడ్ కార్యాలయాన్ని 9959114545, 9391015407 సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో మెడికో అబ్రాడ్ రాజమండ్రి ఇన్‌చార్జి అబ్దుల్ షామర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ డీన్ ఇలినాబెల్లియాకోవా